# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 22 సెప్టెంబరు, 2026 | పేజీలు : 08


## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన డిఎస్పి



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** వినాయక చవితి పండుగ సందర్భంగా ఈ నెల 23,24 న నిర్వహించనున్న గణేష్ నిమజ్జానానికి సంబంధించి పోలీసుశాఖ చేపట్టిన ఏర్పాట్లను ములుగు డీఎస్పీ రవీందర్ సోమవారం పరిశీలించారు గోవిందరావుపేట మండల చల్వాయి గౌరరం చెరువును సందర్శించి న ఆయన నిమజ్జన ప్రదేశంలో భద్రతా ఏర్పాట్లును పరిశీలించారు నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలె చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచించారు ట్రాఫిక్ మళ్లింపు లైటింగ్ బారికేడ్లు ఏర్పాటు భక్తుల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లును పరిశీలించి పలు సూచనలు చేశారు భక్తులు ప్రశాంతంగా సురక్షితంగా గణేష్ నిమజ్జనం నిర్వహించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని నిమజ్జన కార్యక్రమంలో పోలీసులకు సహకరించాలని డీఎస్పీ రవీందర్ కోరారు ఈ కార్యక్రమంలో పసర సీఐ దయాకర్ ఎస్ఐ తాజుద్దీన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గణేశ్ నవరాత్రోత్సవాలలో మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట మున్సిపల్ పరిధిలో వివిధ వార్డుల్లో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో వివిధ యువజన సంఘాలు,ఉత్సవ కమిటీలు పెద్దఎత్తున వినాకయ విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. నవరాత్రోత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక అర్చనలు, కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహిస్తున్నారు. రాత్రివేళల్లో సైతం భజనలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నవరాత్ర్సోవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు.

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ మంత్రిహరీష్‌రావు**

సిద్దిపేట మున్సిపల్ పరిధి 3వ వార్డులో గణేశ్ ఉత్సవ కమిటీ,అంబేద్కర్ యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాలను మాజీ మంత్రి హరీష్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అంబేద్కర్ యూత్ గణేశ్ మండపం వద్ద తన్నీరు సత్యనారాయణ గారి జ్ఞాపకార్థం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. అలాగే నర్సాపూర్ రెండవ వార్డు ఎస్సీ కాలనీ రామసేన యూత్, విఘ్నేశ్వర యూత్, భజరంగ్ యూత్, బాలగణేశ్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, తిరుమల్‌రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాస్, జువ్వన్న కనకరాజు తదితరులు పాల్గొన్నారు. ఆనంతరం నిర్వాహకులు మాజీ మంత్రి హరీష్‌రావును సన్మానించారు.



## ప్రజావాణి అర్జీలకు
# అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి



**ప్రజాపక్షం/జనగామ :** జిల్లాలో వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన ధరఖాస్తులను క్షుణంగా పరిశీలించి అత్యంత ప్రాధాన్యతతో సత్వరమే వాటి పరిష్కారానికి కృషి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మేయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజవాణి నిర్వయించగా అదనపు కలెక్టర్ బెన్షాలోంతో కలిసి ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆధికారులకు సూచించారు. రఘునాథపల్లి మండలం గబ్బెట గ్రామానికి చెందిన సిహెచ్ అఖిల ప్రజాపాలన కార్యక్రమం కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి మండలం ఈరవెన్ను గ్రామానికి చెందిన అనుముల కొంరయ్య తన ఇంటికి వెల్లె రహదారి బాటను కబ్జా చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. స్టేషన్‌ఘనపూర్ మండలం చాగల్ గ్రామానికి చెందిన సత్తు పోషాలు తన ఒక ఎకరం 17 గుంటల భూమి 2018 నుండి తన పేరుపై రావడం లేదని తన భూమిని పట్టా ఇప్పించాలని కోరారు. దేవరుప్పుల మండలం సీతాపురం గ్రామానికి చెంఈదిన డి సత్తచీ తన భూమిని సర్వే సర్వే చేసి హద్దులు ఏరాపటు చేయాలని కోరుతూ కలెక్టర్‌ను కోరారు. నర్మెట మండలం కన్నెబోయినగూడెం గ్రామానికి చెందిన కలకుంట్ల అయిలమ్మ తనకు స్థలం ఉందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ధరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు.

ఈ ప్రజావాణిలో జడ్‌పి సిఈఓ బలరామరావు, డిఆర్‌డిఓ భాస్కర్, సిపిఓ చినకోట్యానాయక్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భూపాలపల్లిని క్షయ రహిత
# జిల్లాగా తీర్చిదిద్దాలి

**అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఉచిత స్క్రీనింగ్ శిబిరాలలో ప్రతి ఒక్కరూ పరీక్షలు చేపించుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయంలో టిబి పరీక్షలు నిర్వహణ, అనంతరం వైద్య సేవలు తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీబీ లక్షణాలను తొలిదశలోనే గుర్తించి చికిత్స అందించడంతో వ్యాధి వ్యాప్తిని పూర్తిగా అరికట్టవచ్చని అన్నారు. రెండు వారాలకు పైగా దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, తెమడలో రక్తం పడటం, ఛాతీ నొప్పి, ఆయాసం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం, త్వరగా అలసిపోవడం, మెడ లేదా ఇతర శరీర భాగాల్లో వాపులు, గడ్డలు ఏర్పడటం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దని తక్షణమే పరీక్షలు చేపించుకోవాలని సూచించారు. శరీరంలోని పలు అవయవాలకు టీబీ సోకే అవకాశం ఉన్నందున అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. తల వెంట్రుకలు, గోర్లు తప్ప శరీరంలోని ఏ అవయవానికైనా టిబి సోకే అవకాశం ఉందని నిర్లక్ష్యం చేయొద్దని తెలిపారు. టీబీ లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లేదా జిల్లా ఆసుపత్రిలో ఉచితంగా ఎక్స్‌రే, తెమడ పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం ద్వారా ఉచితంగా చికిత్స, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. వైద్యుల సూచన మేరకు మందులను క్రమం తప్పకుండా పూర్తి కాలం వినియోగించాలని, మధ్యలో మందులు నిలిపివేస్తే డ్రగ్ రెసిస్టెంట్ టీబీ వచ్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, డా॥ మధుసూదన్, ఆర్డిఓ హరికృష్ణ అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహిం చాలని బచ్చన్నపేట ఎస్‌ఐ శ్రీకాంత్ వినాయక మండపాల నిర్వాహకులకు సూచించారు. సోమ వారం పోచన్నపేట గ్రామంలో సర్పంచ్ ఫిరోజ్ అధ్యక్షతన వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ జ్జనం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, పోలీసుల సూచనలు, నిబంధనలపై ఎస్‌ఐ అవగాహన కల్పించారు. చెరువులు, నీటి ప్రాంతా లలో లోతు ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో ఎట్టి పరిస్థి తులలోను దిగరాదని, విద్యుత్ తీగలు, చెట్ల కొమ్మల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూ చించారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఫిరో జ్, జీపీవో, గ్రామ పెద్దలు, సుమారు 30 మంది వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** సింగరాజుపల్లి గ్రామం లో సోమవారం ఆర్థిక అక్షరాస్యత అవగాహన సద స్సును నిర్వహించారు. ఆర్బీఐ ఆదేశాల మేరకు వీఐడీఏస్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ ఊర్మిల మల్లారెడ్డి హాజరయ్యారు. విశిష్ట అతిథిగా ఆర్బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు అలవాట్లు, డిజిటల్ లావాదేవీలు, ప్రభుత్వ పథకాలు, పీఎంజే జేబీవై, పీఎంఎస్‌బీవై, ఏపీవై, తదితర పథకాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సింగ రాజుపల్లి టీజీబీ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్, వీఐడీఏస్ సీఈ సంతోష్, కౌన్సిలర్లు ప్రశాంత్, రవి వర్మ, స్వాతి, పాల్గొన్నారు.

## జాతీయ రక్తదాత పురస్కారం అందుకున్న రాజిరెడ్డి

**ప్రజాపక్షం/జఫర్‌గఢ్:** మండలంలోని కూనూరు గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త, రక్తదాత పల్లె రాజిరెడ్డికి జాతీయ ఉత్తమ రక్తదాత పుర స్కారం లభించింది. యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలోని పీఎస్‌ఆర్ కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో భారత్ రక్త ధాన్ సేవ మిషన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ అవార్డును అందజేశారు. సుమారు 40 సార్లు రక్తదానం చేసి నందుకు రాజిరెడ్డిని సన్మానించారు. ఆయన సేవలు అభినందనీయమని అతిథులు కొనియా డారు. అవార్డు అందుకోవడంపై కూనూరు గ్రామ స్థులు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడీ అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**ప్రజాపక్షం/మహదేవపూర్:** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మహదేవపూర్ ప్రాజెక్టు పరి ధిలో అంగన్వాడీ కేంద్రాల నియామక ప్రక్రియలో భాగంగా సోమవారం మండలకేంద్రంలోని ఐసిడి ఎస్ కార్యాలయంలో అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన నిర్వహించినట్లు సిడిపిఓ రాధిక తెలి పారు.ఈ సందర్భంగా 180 మంది అభ్యర్థులకు అవకాశం కల్పించగా 117 మంది అభ్యర్థులు హాజ రైనట్లు తెలిపారు.ధృవీకరణ పత్రాల పరిశీలనకు హాజరు కాని అభ్యర్థులు ఈ నెల 24 న తమ ధృవ పత్రాలతో హాజరై పరిశీలన చేయించుకోవాలని తెలిపారు.తాడిచెర్ల1,2,4,7కేంద్రాలకు సంబంధిం చిన అభ్యర్థులు ఈ నెల 22 వ తేదీన రిజినల్ సర్టి ఫికెట్ల జిరాక్స్,సంబందిత త్రాలతో పాటు పాస్‌పోర్ట్ ఫోటోలతో హాజరు కావాలని తెలిపారు.

## పిఏసిఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం



**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** హసన్‌పర్తి ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘం (పిఏసిఎస్) నూతన ఛైర్మన్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం సోమవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇన గాల వెంకట్రామ్ రెడ్డి, వరంగల్ గ్రేన్ మార్కెట్ ఛైర్మన్ పులి ప్రియాంక ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన పిఏసిఎస్ ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, పాలకవర్గ సభ్యులందరికీ డీసీసీ అధ్యక్షులు, గ్రేన్ మార్కెట్ ఛైర్మన్ శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా సత్కరించి తమ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలోని మన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు పక్షపాత ప్రభుత్వం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వ్యవసాయ రంగంలో సహకార సంఘాల పాత్ర అత్యంత కీలకమైన దని, నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి నేతృత్వంలోని పాలకవర్గం హసన్‌పర్తి పరిధిలోని ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు, ఎరు వులు అందేలా చూస్తూ, రైతులకు నమ్మకమైన వేదికగా నిలవాలి. క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలి. అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్ని కైన డైరెక్టర్లు, సహకార శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## యువత సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** యువత సేవా కార్యక్ర మాలలో చురుకుగా పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సేవా సంకల్ప్ అభియాన్'లో భాగంగా, బీజేవైఎం హనుమకొండ జిల్లా అధ్యక్షులు పున్నం వేణు, 15,16,17 డివిజన్లు గీసుగొండ సంగెం మండల బీజే వైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాత లకు ప్రశంసా పత్రాలను అందజేశారు.అనంతరం కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ, యువత సేవా కార్యక్ర మాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయవచ్చని, యువతలో సేవాభావాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఇన్‌చార్జి పెసురు విజయ్ చందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సంద్ర మధు, డివిజన్ అధ్య క్షులు జిల్లేపు ప్రసన్న, రాంప్రసాద్, భోజం విజయ్, మండల అధ్యక్షులు దామెరుపుల చంద్రమౌళి, కొంగర రవి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు, వరం గల్ జిల్లా కార్యాలయం కార్యదర్శి కంది క్రాంతి కుమార్ జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి బందెల రేణుక, బీజేవైఎం నాయకులు నిఖిల్ రావు, పోరెడ్డి ప్రదీప్ రెడ్డి, రాచర్ల నరేష్, కందుల రవి వర్మ, బోను రాజేష్, బట్ట మేకల శ్రీనివాస్, బైకానీ వెంకటేష్, వీరేష్, బొమ్మగాని సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సేవాదళ్ కమిటీల బలోపేతానికి కృషి



**ప్రజాపక్షం/జనగామ :** జిల్లాలో మహిళా సేవాదళ్ కమి టీల బలోపేతానికి కృషి చేయాలని మహిళా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షురాలు పడాల సంగీత, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ సేవాదళ్ మహిళలకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా సేవాదళ్ కమిటీల ఏర్పాటు, సంస్థాగత కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుగూ గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సేవాదళ్ కమిటీలను బలోపేతం చేయా ల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా, మండల, నియోజక వర్గ స్థాయిలో బాధ్యతలు చేపట్టి పార్టీ కోసం పనిచేయ డానికి ఆసక్తి అవకాశాలు ఉంటాయన్నారు. ఈ సమావే శంలో కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జాయ మల్లేష్, మహిళా సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మేరీ, జనరల్ సెక్రటరీ విజయ, అరుణ, పద్మ, రవి, ప్రభాకర్ రెడ్డి, బిర్రు సత్యనారాయణ, గుగులోతు కిషన్ తదిత రులు పాల్గొన్నారు.

## విష్ణు ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఎస్‌ఐ, కానిస్టేబుల్ మాక్ టెస్ట్



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ప్రముఖ విష్ణు ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో అకాడమీ ఫౌండర్ విష్ణు వర్ధన్ గౌడ్ జన్మ దినం సందర్భంగా సబ్ ఇన్‌స్పెక్టర్, కాని స్టేబుల్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు మాక్ టెస్ట్ నిర్వహిం చారు.స్థానిక కాకతీయ విశ్వవిద్యా లయం, నయీంనగర్‌లోని వాగ్దేవి కళాశా లలో నిర్వహించిన ఈ మాక్ టెస్ట్‌కు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేశారు.ఈ సందర్భంగా విష్ణు ఐఏఎస్ అకాడమీ ఫౌండర్ విష్ణు వర్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. మాక్ టెస్ట్ ప్రశ్నపత్రాన్ని సీనియర్ ఫ్యాకల్టీతో రూపొందించామని, తుది పరీక్షలో ఉండే ప్రశ్నపత్రం సరళి, ప్రమాణాలకు అనుగుణంగా ఈ పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. ఈ మాక్ టెస్ట్ ద్వారా విద్యార్థులకు పరీక్షా విధానంపై అవగాహన కల్పించడంతో పాటు, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొ న్నారు. ఇప్పటివరకు ఎలాంటి పోటీ పరీక్షలు రాయని విద్యార్థు లకు ఈ మాక్ టెస్ట్ ఒక మంచి అనుభవంగా ఉపయోగపడుతుం దని, పరీక్షలపై ఉన్న భయాన్ని తొలగించడంతో పాటు తమకు ఉన్న బలాలు, బలహీనతలను గుర్తించుకునేందుకు ఇది ఎంత గానో దోహదపడుతుందని తెలి పారు. మాక్ టెస్ట్‌కు హాజరైన విద్యార్థుల నుంచి మంచి స్పందన లభించిందని వెల్లడించారు.మాక్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థుల్లో ప్రిలిమ్స్ పరీక్షలో అర్హత సాధించే వారికి పూర్తి స్థాయి మార్గదర్శకత్వం, గైడెన్స్ అందించి, మెయిన్స్ పరీక్షలోనూ అర్హత సాధించేలా అకాడమీ తర ఫున అవసరమైన సహకారం అందిస్తామని విష్ణు వర్ధన్ గౌడ్ తెలిపారు.అనంతరం ప్రభుత్వ మెటర్నిటీ ఆసుప త్రిలో గర్భిణీలు, బాలింతలకు పండ్లు పంపిణీ చేశారు.

## ఎయిర్‌పోర్టుకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టాలి

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు భారత మాజీ ప్రధానమంత్రి, తెలంగాణ బిడ్డ పాములపర్తి వెంకట నరసింహారావు పేరు పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసి డెంట్ రాజనాల శ్రీహరి కోరారు. దేశం అత్యంత కీలకమైన ఆర్థిక పరి స్థితిని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన పీవీ నరసింహారావు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో కీలక మైన సంస్కరణలకు శ్రీకారం చుట్టారని, దేశాన్ని ఆర్థికంగా కొత్త దిశలో నడిపించడంలో ఆయన పాత్ర చారిత్రాత్మకమైనదని పేర్కొ న్నారు. వరంగల్ ప్రాంత అభివృద్ధికి విమానాశ్రయం ఎంతో కీలక మని,పారిశ్రామిక అభివృద్ధి, వాణిజ్యం, విద్య, వైద్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలకు ఇది మరింత ఊతమివ్వగలదని,అలాంటి ప్రతిష్ఠాత్మక విమానాశ్రయానికి తెలంగాణ గర్వకారణమైన మహానేత పీవీ నరసింహారావు గారి పేరు పెట్టడం ద్వారా ఆయన సేవలను భవి ష్యత్ తరాలకు గుర్తు చేసినట్లవుతుందని తెలిపారు. పీవీ నరసింహా రావు తెలంగాణ ప్రాంతానికి, భారతదేశానికి అందించిన అపారమైన సేవలను స్మరించుకుంటూ, వరంగల్ డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుకు ఆయన పేరు పెట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, సంబంధిత ప్రజాప్రతినిధులను కోరుతున్నామని పేర్కొన్నారు.

## ఘనంగా కుంకుమ పూజ



**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలకేంద్రంలోని బిసి కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద సోమవారం శ్రీకృష్ణ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ మండపంవద్ద పూజారి సంతోష్ ఆధ్వర్యంలో మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు.ఈసందర్భంగా గణనా ధుడికి పంచామృత అభిషేకం,పుష్పాలంకరణ,చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులు,గ్రామప్రజలు శాంతి సౌభాగ్యాలతో ఉండాలని తమ భర్తల ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.

## ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్ర లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు మండల స్థాయి ప్రజావాణి కార్య క్రమం నిర్వహించబడిందని, మండల నోడల్ అధికారి ఎంపీడీవో శివ శంకర్ రెడ్డి తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖా స్తులు స్వీకరించబడిందని, ఇందిరమ్మ ఇండ్లు (26) రెవెన్యూ శాఖ (03) నీటిపారుదల శాఖ (01) సంబంధించిన దరఖాస్తులు వచ్చా యని వారు తెలిపారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పరిశీలించిన అధికారులు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గణేష్ నిమజ్జనం సమీపిస్తున్న నేప థ్యంలో సోమవారం మండల కేంద్రం లోని శనిగచెరు వును తహసి ల్దార్ బైరెడ్డి రాజేష్, ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్,ఎంపీడీవో కావ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి బాల కిషన్ తో కలిసి నిమ జ్జనం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. గణేష్ నిమజ్జనం చేసే ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా అవసరమైన ఏర్పాట్లు,ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు వంటి అంశా లపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. మండలంలో గణేష్ నిమజ్జన సమయంలో ఉత్సవ కమిటీ నిర్వాహ కులు స్వీయ నియంత్రణ పాటించి గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు కోరారు.

## కాళేశ్వరం ఆలయంలో లక్ష్మీ గణపతి హోమం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి అనుబంధ ఆలయమైన ఆది ముక్తీశ్వర ఆలయ ప్రాంగణంలోని బాలాలయం వద్ద నిర్వహిస్తున్న వరసిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం వినాయకునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.దీనిలో భాగంగా ఉదయం 11గంటలకు ఆలయ అర్చక బృందం ఆధ్వర్యంలో వినాయకునికి ప్రత్యేక పూజలు ఆచరించి అనంతరం ఆలయ వేద పండితుల వేద మంత్రోచ్ఛరణాల మద్య గణపతి షడక్షరి సహిత లక్ష్మీ గణపతి మూలమంత్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి, ఆలయ ధర్మకర్త గందెసిరి సత్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు విజయలక్ష్మి, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్ తీగలు తగలకుండా చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గోదావరి నదిలో జరుగనున్న వినాయక విగ్రహాల నిమజ్జనం వేడుకల సందర్భంగా కాటారం, మహాదేవపూర్, కాళేశ్వరం మార్గాల ద్వారా కొనసాగే గణేశ్ విగ్రహాల వాహనాలకు రహదారిపై ఎలాంటి విద్యుత్ లైన్ తీగలు తగలకుండా చర్యలు చేపట్టాలని సోమవారం ఎన్పీడిసిఎల్ సీఈ అన్నపూర్ణ విద్యుత్ అధికారులను ఆదేశించారు.అనంతరం ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేసారు.అనంతరం కాళేశ్వరం గోదావరి నది వద్ద ఏర్పాటు చేయనున్ననిమజ్జన ప్రాంతాన్ని ఆమె విద్యుత్ అధికారులతో సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి సర్కిల్ ఎస్ఈ సదానందం, డీఈ (టెక్నికల్) జగదీశ్, కాటారం డీఈ నాగరాజు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వైద్య పండిత్ అవార్డుతో ఆనందానికి సత్కారం

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు ఆనందం గత నాలుగు దశాబ్దాలుగా ఆయుర్వేదంలో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా వైద్య పండిత్ అవార్డు అందుకున్నారు. భద్రాచలంలో ఈ నెల 8,9,10 తేదీలలో జరిగిన వంశపార వైద్య మహా సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 వ వార్షిక సదస్సులో పురస్కారాన్ని అందుకున్నారు.వైద్య సదస్సులో తెలంగాణ ఆంధ్రప్రదేశ్,ఛత్తీస్‌గడ్,కెరళ,కర్ణాటక,తమిళనాడు,బిహార్,ఒడిసా రాష్ట్రాలకు చెందిన వైద్యుల పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనందం మాట్లాడుతూ ఈ అవార్డు రావడం ఆనందంగా ఉందని దీర్ఘకాలిక వ్యాధులకు సంబందించి ఔషదాలు తయారు చేసానని అన్నారు.ఈ సందర్భంగా మొక్కల వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల ప్రదర్శనలో 500 రకాల మొక్కలను ప్రదర్శించినట్లు తెలిపారు.ఔషద మొక్కల పరిరక్షణలో భాగంగా అడవులను కాపాడాలని సంప్రదాయ వైద్యానికి ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

## రాజకీయాలలో సిగ్గులేని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది రాజయ్యే

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రజాపక్షం/జనగామ:** రాజకీయాలలో సిగ్గులేని వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది రాజయ్య అని, రాజయ్య డకౌట్ కాలేదని హిట్ వికెట్ ద్వారా సెల్ఫ్ గోల్ కొట్టుకున్నాడని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు. స్టేషన్‌ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎస్ కన్వెన్షన్‌లో నిర్వహించిన ఘనపూర్ పట్టణ, వార్డు, అనుబంధ కమిటీల పరిచయ కార్యక్రమం, పట్టణ విస్తృతస్థాయి సమావేశానికి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు నియోజకవర్గం పేరుని, ఎమ్మెల్యే పేరు చెప్పుకోవడానికే సిగ్గుపడేట్లు చేసిన వారి పేరు నేను మర్చిపోయానని, ప్రజలు కూడా మర్చిపోయారన్నారు. అలాంటి వారి గురించి మాట్లాడుకోవడం కూడా వేస్ట్ అన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుండి 20 ఏళ్లుగా ఆగిన అభివృద్ధిని పూర్తిచేసే ప్రయత్నం చేస్తున్నానన్నారు. స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో ఎక్కడా లేని విధంగా 1600 కోట్ల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. రూ.45.05కోట్లతో 100 పడకల ఆసుపత్రి, 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెవెన్యూ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్, 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, 6.10కోట్లతో డిగ్రీ కళాశాల, 400 కోట్లతో ఆర్అండ్‌బీ , పంచాయితి రాజ్ హ్యామ్ రోడ్ల అభివృద్ధి వంటి అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో స్టేషన్ ఘనపూర్ పట్టణాన్ని మున్సిపాలిటీ చేస్తానని హామీ ఇచ్చానని, ఇచ్చిన మాట ప్రకారం మున్సిపాలిటీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్‌కుమార్, అంబటి కిషన్ రాజ్, కౌన్సిలర్లు, వార్డు అధ్యక్షులు, పట్టణ కమిటీ కార్యవర్గ సభ్యులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఒబిసి ఆధ్వర్యంలో ఘనంగా కొండా లక్ష్మ ణ్ బాపూజీ వర్ధంతి



**ప్రజాపక్షం/హనుమకొండ :** తెలంగాణ ఉద్యమ నాయకుడు,స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ 14వ వర్ధంతిని హనుమకొండ రాంనగర్ లోని బీసీ భవన్ లో ఓబీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.బీసీ నేతలు, వివిధ కులసంఘాల ప్రతినిధులతో కలిసి ఓబీసీ చైర్మన్, కుడా మాజీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ , ఓబీసీ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ గడ్డం భాస్కర్ కొండా లక్ష్మ ణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం బాపూజీ చేసిన కృషిని ఓబిసి చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ గుర్తుచేశారు.ప్రజా ప్రయోజనాల కోసం పదవులను సైతం త్యాగం చేసిన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడని, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయమని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ నాయకులు సంగం వేణుమాధవ్ గౌడ్, గాజుల సంపత్, చక్రపాణి, శ్రీకాంత్, పాల్గొన్నారు.

## బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు




**ప్రజాపక్షం/దామెర :** జిల్లాలోని దామెర మండలంలోని ఒగ్లాపూర్ లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సమితి కోఆర్డినేటర్ ఇసంపల్లి సుదర్శన్ ఆధ్వర్యంలో మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన సదస్సు సోషల్ వెల్ఫేర్ స్కూలు అండ్ కాలేజీ ప్రిన్సిపాల్ సిలువేరు ఆనందరావు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హనుమకొండ సిడబ్ల్యుసి సభ్యులు కే దామోదర్ మాట్లాడుతూ మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై అవగాహన కల్పించడం ఎంతో శుభదాయకమని ప్రపంచంలో దేశంలో రాష్ట్రంలో అనేకచోట్ల మానవుల అవయవాల దోపిడీ కొరకు మనుషుల నుండి కిడ్నీలు ,గుండె ,లివర్, ఐస్ లాంటి అవయవాలు దోపిడీ చేస్తూ మానవులను అక్రమంగా కిడ్నాప్ చేసి, మత్తుమందులు ఇచ్చి ,ప్రలోభ పెట్టి, ఆశపెట్టి ,ఉద్యోగాల పేరట, జాబు పేరు మీద, మ్యారేజి మ్యాట్రిమోనీ పేరు మీద, ఒక ప్రాంతం నుంచి ఇంకొక ప్రాంతానికి తరలించి డబ్బు సంపాదించుకునే కొన్ని ముఠాలు ఉన్నాయని, వారి పట్ల అప్రమత్తంగా ఉంచే బాధ్యత ఉపాధ్యాయుల మీద, విద్యార్థుల పైన ఎంతో ఉందని చెప్పారు.యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సబ్ ఇన్ స్పెక్టర్ స్రవంతి మాట్లాడుతూ మానవ, బాలల అక్రమ రవాణా నిర్మూలన పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి దాని నివారణ కొరకు నిగా పెట్టవలసిన బాధ్యత ప్రతి ఉపాధ్యాయుడు మీద, విద్యార్థుల పైన ఉందని చెప్పారు. ఈ సమావేశంలో హనుమకొండ బాలల సంక్షేమ సమితి సభ్యులు కే. దామోదర్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సిలువేరు ఆనందరావు,ఎఫ్ ఎంఎం సాంఘిక సేవ సమితి హనుమకొండ జిల్లా ఫీల్డ్ కోఆర్డినేటర్ ఈసంపల్లి సుదర్శన్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ శ్రావణి, సాంఘిక సంక్షేమ పాఠశాల అండ్ కళాశాల ఉపాధ్యాయులు, లెక్చరర్స్,న్యూ సైన్స్ కళాశాల ఎమ్మెస్ డబ్ల్యూ విద్యార్థులు 20 మంది పాల్గొన్నారు.

## ఉద్యోగులలో ఉత్సాహాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** టీజీఎన్‌పీడీసీఎల్‌లో క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళ్తున్నామని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు. ఉద్యోగులలో పని ఒత్తిడిని తగ్గించి ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ నెల 17 నుంచి 19వ తేదీ వరకు నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్స్, ఆఫీసర్స్ క్లబ్‌లో తెలంగాణ ట్రాన్స్‌కో, డిస్కంల ఇంటర్ సర్కిల్ టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఈ క్రీడా పోటీల్లో టేటీల్లో టెన్నిస్ టీమ్ ఈవెంట్‌లో కార్పొరేట్ కార్యాలయ జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా విజేతలు చీఫ్ జనరల్ మేనేజర్ వి. వేణుబాబు, చీఫ్ ఇంజనీర్ ఏ. సురేందర్, జి.గణేష్ సోమవారం హన్మకొండ నక్కలగుట్ట టీజీఎన్‌పీడీసీఎల్ సంస్థ ప్రధాన కార్యాలయంలో డైరెక్టర్ల సమక్షంలో సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, ట్రోఫీని సీఎండీకి అందజేశారు.ఓపెన్ డబుల్స్ విభాగంలో వి. వేణుబాబు, ఏ. సురేందర్ ప్రథమ స్థానం సాధించగా, ఓపెన్ సింగిల్స్ విభాగంలో కూడా వి. వేణుబాబు తృతీయ స్థానం సాధించారు. 9 జట్లు టీం ఈవెంట్ లో, డబుల్స్ లో 16 టీం లు తలపడగా కార్పొరేట్ కార్యాలయం రెండింటిలో మొదటి స్థానంలో నిలించింది.ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు , వి. తిరుపతి రెడ్డి, సి. ప్రభాకర్ , జియం యం .హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

## లక్ష్మీపూర్‌లో ప్రత్యేక వైద్య శిబిరం



**ప్రజాపక్షం/కమలాపూర్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమలాపూర్ పరిధీలోని లక్ష్మీ పూర్ గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నాగరాజు నిర్వ హించారు. ఈ సందర్భంగా గ్రామంలో డ్రై డే యాక్టివిటీతో పాటు ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణ, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో 78 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి రక్త నమునాలు సేకరించారు. వైద్యుల సూచనల మేరకు అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్, డాక్టర్ రోహిత్, ఏఎన్ఎం సంపూర్ణ, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్, ఆశా కార్యకర్తలు అనిత, రమ తదితరులు పాల్గొన్నారు.

## అశోక్ కాలనీలో వైభవంగా గణపతి నవరాత్రోత్సవాలు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హన్మకొండలోని 57వ డివిజన్ అశోక్ కాలనీలో గణపతి నవరాత్రోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.ఉత్సవాల్లో భాగంగా సోమవారం వరంగల్ పశ్చిమ నియోజక వర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి, నాయిని నీలిమ మన వినాయక మండపం దర్శించు కోవడం జరిగింది.వారికి దేవాలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు చింత శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి సరోత్తం రెడ్డి మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా అశోక్ కాలనీలో గణేష్ నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో, అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గత కొన్ని సంవత్సరాలుగా ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించామని చెప్పారు. కాలనీవాసులు, కమిటీ సభ్యుల సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, మహిళలు, కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదానం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండల కేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో వినాయక చకవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహాఅన్నదాన కార్యక్రమానికి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరయ్యారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విఘ్నేశ్వర కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** సోమవారం అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ సభ్యుడు, సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవత్వం వెల్లివిరిసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా వివిధ కారణాలతో ఏర్పడుతున్న విభేదాలు, హింస, ద్వేషపూరిత భావాలు మానవ సమాజానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. సమస్యలకు హింస పరిష్కారం కాదని, సంభాషణ, సహనం, పరస్పర గౌరవం ద్వారా విభేదాలను పరిష్కరించుకోవాలని సూచించారు.శాంతి అనేది కేవలం యుద్ధాలు లేకపోవడం మాత్రమే కాదని, ప్రతి వ్యక్తి గౌరవంగా, స్వేచ్ఛగా, భద్రంగా జీవించే పరిస్థితులు ఏర్పడటమే నిజమైన శాంతి అని అన్నారు. కుటుంబం నుంచి సమాజం వరకు ప్రేమ, సోదరభావం, సహనం, మానవతా విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ప్రపంచ శాంతి కోసం యువత, విద్యార్థులు ముందుకు వచ్చి శాంతి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని, భవిష్యత్ తరాలకు ద్వేషం లేని, హింస లేని, ప్రశాంతమైన ప్రపంచాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని నిమ్మల శ్రీనివాస్ కోరారు.

## మరిపెడ బులియన్ మర్చంట్ అధ్యక్షునిగా రమేష్ ఏకగ్రీవ ఎన్నిక



**ప్రజాపక్షం/మరిపెడ:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల బులియన్ మార్చంట్ అధ్యక్షునిగా మరిపెడ పట్టణ కేంద్రనికి చెందిన ప్రముఖ జ్యువేలరీ మేకర్ తాడురి రమేష్ ఆచారి ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రధాన కార్యదర్శులుగా మాసబత్తిన సతీష్,అనుముల కృష్ణప్రసాద్,ఉపఅధ్యక్షులుగా మునావర్ నాగేశ్వర రావు,కోశాధికారిగా మొత్కురి చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులుగా అనుముల సుధకర్, తదితరులు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రమేష్ మాట్లడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన కమ్యూనిటి సభ్యులందరికి ధన్యవాధాలు తెలుపుతున్నానని,పారదర్శకంగా నిర్వహిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమ్యునిటి సభ్యులందరు పాల్గోన్నారు.

## గణనాథుని సన్నిధిలో మహా అన్నదానం

### ప్రత్మేక పూజల్లో పాల్గోన్న ఎమెఉ్మల్యే మురళినాయక్

**ప్రజాపక్షం/గూడూరు:**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి మహా అన్నదానం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అన్నదాన కార్యక్రమ దాత బుడిగే మాసన సతీష్ గౌడ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహా అన్నదాన కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గోని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఈసందర్భంగా భక్తులు స్థానిక ప్రజలు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలోపాల్గోన్నారు.ఈసందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ గణపతి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు అన్నదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమానికి సహకరించిన దాత బుడిగే మానస సతీష్ గౌడ్కు హాజరైన ఎమ్మెల్యే మురళి నాయక్కు కృతజ్ఞతలు తెలిపారు.మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల ప్రజలు వివిధ పార్టీ నాయకలు కార్యకర్తులు యూత్ నాయకలు గ్రామస్థులు వ్యాపారస్తులు కలిసి విజయవంతం చేశారు.

## గ్రామపంచాయతీకి టెంట్ అందజేత



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గాంధీనగర్ గ్రామ పంచాయతీకి దాత బొబ్బల సాంబయ్య సోమవారం గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న కు టెంట్ ను అందజేశారు గ్రామ పంచాయతీ అధీనంలో ఉండే ఈ టెంట్ను గ్రామ ప్రజలు శుభకార్యాలతో పాటు ఇతర అవసరాలకు వినియోగించుకోవచ్చని సర్పంచ్ తెలిపారుగ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా టెంట్ను అందజేసిన దాత బొబ్బల సాంబయ్యకు గాంధీనగర్ గ్రామ ప్రజల తరపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు అనంతరం పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో దాత సాంబయ్యను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వల్లపు మహేష్ వార్డు సభ్యుడు శంకర్ గ్రామస్తులుబానోతు బాలు భూక్య సుక్య లిక్కి మల్లయ్య లిక్కి నరేష్ చిల్పూర్ శ్రీను బెల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వినతులకు సత్వర పరిష్కారం అందించాలి

### ప్రజావాణిలో 94 దరఖాస్తుల స్వీకరణ



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజల నుండి అందే ఫిర్యాదులను సత్వర పరిష్కారం అందించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి వెంకన్న పేర్కొన్నారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యాన్ని ఎంతమాత్రం సహించబోమని అధికారులను ఆయన హెచ్చరించారు. పెండింగ్లో ఉన్న అంశాలను తక్షణమే పరిష్కరించడంతో పాటు, తీసుకున్న చర్యలను సంబంధిత ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అనవసర జాప్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజలకు అందించే ప్రతి పౌర సేవలో పారదర్శకత, జవాబుదారితనం, వేగం ప్రధానంగా ఉండాలని కమిషనర్ పేర్కొన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు వివరాలు టౌన్ ప్లానింగ్ 41, ఇంజనీరింగ్ 29, ఆరోగ్యం, పారిశుధ్యం 10, రెవెన్యూ 08, నీటి సరఫరా 05, హార్టికల్చర్ 01, మొత్తం 94 దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జనా, సూపరింటెండింగ్ ఇంజనీర్ రాజ్కుమార్, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్నరాణి, సమ్మయ్య, సెక్రటరీ అనిల్బాబు, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, పన్నుల అధికారి రామకృష్ణ అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐకేఎంఎస్ నాలుగవ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ వరంగల్:** ఈనెల 28, 29, 30 తేదీలలో ఖమ్మం జిల్లా కేంద్రంలో అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) నాల్గొవ జాతీయ మహాసభలు జరగబోతున్నాయని ఈ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచర్ల బాలరాజు తెలిపారు. సభలను జయప్రదం చేయాలని కోరుతూ వరంగల్ గ్రైన్ మార్కెట్ సెంటర్లో ఆ సంఘం నాయకులు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈసందర్భగా ఆయన మాట్లాడుతూ 28వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు పెవిలియన్ గ్రౌండ్ నుండి ప్రజా ప్రదర్శన ఉంటుందని, మధ్యాహ్నం రెండు గంటలకు ఎస్సార్ అండ్ బిజిఎన్ఆర్ కాలేజ్ గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. 29, 30 తేదీలలో ఎస్ ఆర్ కన్వెన్షన్ హాల్ లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. సభలను జయప్రదం చేయాలని రైతు కూలీలతో పాటు వివిధ వర్గాల ప్రజలను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి బండి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, సహాయ కార్యదర్శి బండి కుమార్, పోతరాజు రాజు, జక్కుల రమేష్, ఓర్సు సుధాకర్, చేరాలు, శంకర్, భాస్కర్, రాజు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మ ణ్ బాపూజీకి ఘన నివాళి



**ప్రజాపక్షం/ వరంగల్:** చేనేత ముద్దుబిడ్డ, ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అందించిన పోరాట స్ఫూర్తితో చేనేత పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారానికి అకుంఠిత దీక్షతో పోరాడాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. 14వ వర్ధంతి సందర్భంగా వరంగల్ కొత్తవాడలో కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ నిజాం రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా, భూస్వామ్య దోపిడికి వ్యతిరేకంగా, బడుగు బలహీన వర్గాల విముక్తి కోసం లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర అనంతరం చేనేత కార్మికుల హక్కుల కోసం, సహకార వ్యవస్థ నిర్మాణం కోసం వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. చివరి శ్వాస వదిలేవరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తపించాడన్నారు. అశేష త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 14 ఏళ్ళు గడిచిన నేటికీ చేనేత బిసి బడుగు బలహీన వర్గాల పరిస్థితి దారుణంగానే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగబత్తిని యాదగిరి, సామల రమేష్, ఎల్ రామకృష్ణ, నర్సయ్య, చందా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో**

**ప్రజాపక్షం/నెక్కొండ:** స్వాతంత్ర్య సమరయోధుడు తెలంగాణ ఉద్యమ యోధుడు ఆచార్య కొండా లక్ష్మ ణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ చల్లా శ్రీపాల్రెడ్డి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం, తెలంగాణ హక్కుల కోసం కొండా లక్ష్మ ణ్ బాపూజీ చేసిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు.

# మహిళా సంఘాల పనితీరు బలోపేతం చేయాలి



**ప్రజాపక్షం/ఖానాపురం:** మహిళా సంఘాల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఎంపిడిఓ సూచించారు. ఖానాపురం మండల కేంద్రంలో నిర్వహించిన 17వ చైతన్య మండల సమాఖ్య సమావేశానికి ఆయన హాజరై సంఘాల పనితీరు, పథకాల అమలుపై సమీక్షించారు. ఫార్మ్పాండ్ల నిర్మాణం, మ్యాజిక్ సోక్పిట్ల ఏర్పాటు, వీవో భవనాల నిర్మాణ పురోగతి, వీవో గ్రూపుల పనితీరు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఓబిఎంఎంఎస్ పోర్టల్ ద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్దిదారులకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివో స్థాయిలో సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి లబ్దిదారుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా చూడాలని, మహిళా సంఘాల పనితీరును మరింత బలోపేతం చేయాలని ఎంపిడిఓ సూచించారు. ఈ సమావేశంలో ఖానాపురం సర్పంచ్ దాసరి రమేష్, ఎంఎస్ అధ్యక్షురాలు ప్రభావతి, ఏపిఎం రమాదేవి, అన్ని విఓఏలు, వివో ఓబిలు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 11 దరఖాస్తులు




ప్రజాపక్షం/గోవిందరావుపేట:మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 11 దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో వరుణ్కుమార్ తెలిపారు శాఖల వారీగా రెవెన్యూ శాఖకు 3 పంచాయతీరాజ్ శాఖకు 2 హౌసింగ్ శాఖకు 2 హోంశాఖకు 2 ఈజీఎస్కు 1బీసీసంక్షేమశాఖకు 1 దరఖాస్తు అందినట్లు తెలిపారు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో వరుణ్కుమార్ తెలిపారు.

## అంబేద్కర్ ఆశయాలే యువతకు మార్గదర్శకం



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ ఆర్టిఏ జంక్షన్ ఖమ్మం రోడ్డులోని అంబేద్కర్ జంక్షన్లో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 50 ఏళ్ల స్వర్ణోత్సవ జెండావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నెక్కొండ మండలం చంద్రుగొండ గ్రామానికి చెందిన జిల్లా అధ్యక్షుడు మాంకాల యాదగిరి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. 1976లో అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో ఏర్పాటైన సంఘం ఐదు దశాబ్దాలుగా సామాజిక చైతన్య, సంఘ నిర్మాణం కోసం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి కళా వెంకట్, ఉసిల్ల మల్లయ్య, ఉసిల్ల నరసింహారావు, అంబేద్కర్ విగ్రహ కమిటీ అధ్యక్షుడు సాధు రాజశేఖర్, సీదురి రుద్రాన్ష్, ఎర్ర సాయికిరణ్, సిద్ధు, మన్నె నర్సింగం, పాకనటి రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్పోర్టుకు కొమురయ్య పేరు పెట్టడి



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ సాయుధ రైతాంగా పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగానికి గుర్తుగా వరంగల్(మామూనూరు) విమానాశ్రయానికి ఆయన పేరు పెట్టడంతో పాటు నాయుడు పంపు వద్ద కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి దయ్యాల శ్రీనివాస్ కురుమ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. భూమి, భుక్తి, విముక్తి కోసం సాగిన తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమురయ్య ప్రాణత్యాగం చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఆయన పోరాట స్ఫూర్తి, త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలిచేలా ప్రభుత్వం శాశ్వత గుర్తింపునిచ్చే చర్యలు చేపట్టాలని కోరారు.ప్రభుత్వం ఈ ప్రతిపాదనలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీర అశోక్ కుమార్, మండల నరసింహ కురుమతో పాటు కురుమ సంఘం యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు ముమ్మరం

### డిజేలకు అనుమతి లేదు...నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** గణపతి నవరాత్రులు ముగియనున్న నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో నిమజ్జన ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. వినాయక విగ్రహాలను నిమజ్జన ప్రాంతాలకు తరలించేందుకు అధికారులు క్రేన్లను సిద్ధం చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. నిమజ్జన సమయంలో డిజేలు ఏర్పాటు చేసి అధిక శబ్దంతో పాటలు, డ్యాన్సులు నిర్వహించరాదని సిఐ ఫణిందర్ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్దలతో నిర్వహించాలని కోరారు.

## వినాయక అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్ శ్రీదేవి శ్రీనివాస్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** 26వార్డులోని జిఆర్ గార్డెన్ సమీపంలో, వాసవి కళ్యాణమండపం రోడ్డులోని రైతు బజార్ దగ్గరలో ఏర్పాటుచేసిన గణపతి వినాయక ఉత్సవ కమిటీల వారు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఉత్సాహ కమిటీ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వార్డ్ అధ్యక్షుడు గుండెబోయిన శివకోటి, వేల్పుల శ్రీను, వేల్పుల కన్నయ్య, వేల్పుల సాంబయ్య, బండి వేణు, దోనాల రవి, దోర్నాల శ్రీధర్, సంఘ రమేష్, అడుప రాంబాబు, వేల్పుల సాయి తేజ, కొమ్మ శ్రీధర్, నీరటి రంజిత్, చల్ల కర్ణాకర్, బండి సన్నీ, కొమ్మ స్వరూప, నాడెం ఇంద్ర, కళ్ళెపు నీరజ, కాగితపు విష్ణు, చెల్పూరు శ్రీను, పుట్టపాక సాయిలు, బ్రాహ్మణపెల్లి సుమన్, వేణు, మండల సంతోష్, దండు ఐలయ్య, లింగమూర్తి, అందే నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరావుపేట తహశీల్దార్‌గా రవీందర్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** గోవిందరావు పేట మండల నూతన తహశీల్దార్ ఎంఆర్ ఓగా రవీందర్



సోమవారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజాసమస్యలను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు రెవెన్యూ సేవల నిర్వహణలో పారదర్శకతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తానని రవీందర్ పేర్కొన్నారు.

## పాఠశాలలకు విద్యార్థుల సామాగ్రి పంపిణీ

**ప్రజాపక్షం/వాజేడు :** మండల విద్యావనరుల కేంద్రంలో సోమవారం వివిధ పాఠశాలలకు విద్యార్థుల



సామాగ్రి పంపిణీ చేశారు. మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వర రావు చేతుల మీదుగా మండల పరిషత్, జిల్లా పరిషత్, ఆశ్రమ పాఠశాలలకు బూట్లు, బెల్టులు పంపిణీ చేశారు. అలాగే జీపిఎస్ పాఠశాలలకు బ్యాగులు, బెల్టులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు.

## అన్నదానం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** 1వ వార్డులో పోచమ్మ టెంపుల్ దగ్గర ఏర్పాటుచేసిన వినాయకుని



మండపం వద్ద బోడకుంటి మల్లయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘన ంగా నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమానికి భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శ్రీకాంత్, గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు, నల్లగోని బాలకిషన్ గౌడ్, శ్రీనివాస్, రాజయ్య, శ్రీనివాస్, బాలరాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వాతి ఎలక్ట్రికల్ హర్డ్‌వేర్ షాపు ప్రారంభించిన ఎర్రబెల్లి ఉషా

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని సింగరాజుపల్లి గ్రామం ప్రధాన రహహదారి ఆవర



ణలో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీస్వాతి ఎలక్ట్రికల్ హార్డ్వేర్, వైండింగ్ షాపును ఎర్రబెల్లి దయాకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషా దయాకర్‌రావు ప్రారంభించారు.ఈ షాపును ధరావత్ తండా మాజీ సర్పంచ్ బానోత్ గేమా నాయక్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి, మండల అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, మండల నాయకులు సుందర్, రాములు, గోపాల్‌దాస్, మల్లేష్, రాజు, పాల్గొన్నారు.

## 27న జరిగే బహిరంగ పంచాయతీ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ఖానాపురం:** జనాభా లెక్కల ఆధారంగా అన్ని కులాలకు సమాన వాటా కల్పించాలనే డిమాండ్‌తో ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ పంచాయతీ సభను విజయవంతం చేయాలని బిసి, ఎస్‌సి, ఎస్‌టి జేఏసి నియోజకవర్గ ఇన్‌చార్జి రాజేందర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఖానాపురం మండల కేంద్రంలో వివిధ కుల సంఘాల పెద్దల సమక్షంలో సభకు సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన అన్ని కులాలకు వారి వాటా దక్కాలని అన్నారు. ఉద్యోగాలు, భూమి, రాజకీయ రంగాల్లో తమకు దక్కాల్సిన వాటా ఎంతో తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరూ బహిరంగ పంచాయతీ సభకు తరలిరావాలని కోరారు. ఈ నెల 27న



మధ్యాహ్నం 12గంటలకు వరంగల్ హంటర్‌రోడ్డులోని డి కన్వెన్షన్ హాల్‌లో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని కులాల నుండి ప్రజలు స్వచ్ఛందంగా సొంత వాహనాల్లో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ రామగిరి యాదగిరి, జిల్లా కోఆర్డినేటర్ కట్కూరి సునీల్, ప్రధాన కార్యదర్శి గొల్లపెల్లి సురేష్, గుంపుల మల్లయ్య, శ్రీనివాస్, రాజారామ్, బూస అశోక్, పిండి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఖానన‌ం చేసేందుకు స్థలం కేటాయించాలని ప్రజావాణిలో ఫిర్యాదు

**ప్రజాపక్షం/మరిపెడ:** మానవ అంతిమ సంస్కారాలలో భాగంగా ఖాననం(పూడ్చడం) చేసే ప్రజలకు ప్రత్యేక స్మశాన వాటిక ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భూమి కేటాయించాలనీ కోరుతు సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎండి అబ్దుల్ రషీద్,ఏఐటియూసి,సిపిఐ నాయకులతో కలసి సోమవారం మరిపెడ మండల పరిషత్ కార్యలయంలో నిర్వాహించిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసారు.ఈ సందర్భంగా ఎండి అబ్దుల్ రషీద్ మాట్లడుతూ మరిపెడ మున్సిపాలిటితో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామలలో వైకుంఠధామలు ఉన్నప్పటికి,తమ సంప్రదాయాల ప్రకారం కోన్ని కూలలలో ఖాననం చేసే అచారం ఉన్న ప్రజలకు ప్రత్యేకంగా పూడ్చేందుకు తగిన స్థలం అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.మరిపెడ మున్సిపాలిటి, అన్ని గ్రామాల పరిధిలో ప్రభుత్వ భూమి గుర్తించి, ఖనన



చేసే ప్రజల కోసం అవసరమైన మేరకు ప్రత్యేక స్మశాన వాటికకు స్థలం కేటాయించి అభివృద్ధి చేయాలనీ కోరారు.ఈ సమస్యపై తహసిల్ధార్,ఎంపిడిఒ, మున్సిపల్ అధికారులు, సంబందిత శాఖల ఉన్నత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ భూములను పరిశీలించి, ఖననం చేసె ప్రజల కోసం ప్రత్యేక స్మశాన వాటికల కోసం భూమిని కేటాయించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేందర్, జి.వీరన్న, పి.నరేష్, పి.వెంకన్న, డి.నరసయ్య, తదితరులు పాల్గోన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం కార్యాలయానికి వస్తున్న ప్రజలకు నిరాశ

**ప్రజాపక్షం/గూడూరు:** ప్రజా సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం గూడూరు మండలంలో ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతి సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణికీ వివిధ సమస్యలతో ప్రజలు హాజరవుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారుల అందుబాటు ఫిర్యాదుల పరిష్కరం లభిస్తుందని ఆశతో గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు మండల కేంద్రానికి వస్తున్నారు.ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం వాటి పురోగతిపై సమాచారం అందకపోవడం కూడా ప్రజలకు ఇబ్బందిగా మారుతోందని పలువురు చెబుతున్నారు. ఫిర్యాదులపై పర్యవేక్షణ ఏదీ? ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి



వాటి పరిష్కరంపై నిరంతర ఉందని మండల ప్రజలు అభిప్రాయపడుతున్నారు ప్రజావాణి వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత అధికారులకు బాధ్యత అప్పగించాలని కోరుతున్నారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండ ప్రతి ఫిర్యాదుపై బాధ్యతాయుతంగా స్పందించేలా సంబంధిత అదికారులకు సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు, ప్రజల సమస్యల పరిష్కరానికి ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం కేవలం సమావేశానికే పరిమితం కాకుండా ఆచరణలో ఫలితాలు అందించే వేదికగా మారాలని ప్రజలు ఆశిస్తున్నారు.

## సీసీ రోడ్లకు రూ.5.6 కోట్ల మంజూరు

**ప్రజాపక్షం/తాడ్వాయి :** ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల సమగ్ర అభివృద్ధి మంత్రి సీతక్కతోనే సాధ్యమని మండల కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని సీసీ రోడ్లకు రూ. 5.6 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ శాఖ మంత్రి సీతక్కలకు సోమవారం పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు మంకిడి నరసింహ స్వామి,మాజీ అద్యక్షుడు బొల్లు దేవేందర్ మాట్లాడుతూ మంజూరైన నిధులతో మండల



వ్యాప్తంగా రోడ్ల సమస్యలు పరిష్కారమవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఇర్ప వెంకటేశ్వర్లు, సూరకంటి సమ్మక్క, ఆత్మ డైరెక్టర్ మర్రి నరేష్ తదితరులు పాల్గోన్నారు.

## వినాయక మంటపాల్లో అన్నదాన కార్యక్రమాలు

**ప్రజాపక్షం / జనగామ:** వినాయక మండపాల్లో అన్నదాన కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. మంగళవారం నాటికి తొమ్మిది రోజులు కావడంతో బుధవారం 10వ రోజుల నిమజ్జనాలు చేయనున్నారు. ఈ సందర్భంగా ప్రతి వినాయక మండపం వద్ద విస్తృతంగా పూజలు నిర్వయించడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. సోమవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం పలు చోట్ల జరిగిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 20వ వార్డులో రవి నాయక్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టగా ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ బాలాజీ పాల్గొని ప్రారంభించారు. మత సామరస్యానికి ప్రతీకగా వినాయక మండపాలు నిలుస్తు



న్నాయన్నారు. అన్ని మతాల వారు పాల్గొని వినాయక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారన్నారు. ప్రజలకు అంతా మంచే జరగాలని, వారి కోరిన కోర్కెలు తీర్చే విధంగా వినాయకుడు వారిని అన్ని ప్రసాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి నాయక్‌తో పాటు శంకరయ్య, ఆరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి సన్నిధిలో అన్న ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/ములుగు:** గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ములుగు పట్టణ, మండల పరిధిలోని వివిధ గణపతి మండపాల వద్ద నిర్వహిచిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాల్లో ములుగు జిల్లా గ్రంథాలయ



సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనతో ఆయన ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ములుగు మున్సిపాలిటీ పరిధిలోని కృష్ణాకాలనీ, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదాలు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూనూరు అశోక్‌గౌడ్, జంగాలపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్నె రతన్, నాయకులు లక్కీ, గూడెపు రాకేష్, రాజు, ఆయా ఉత్సవ కమిటీల అధ్యక్షులు, నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగి మృతదేహానికి నివాళులర్పించిన తహాసీల్దార్

**ప్రజాపక్షం/వాజేడు :** మండల తహాసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఇంజ సమ్మయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతదేహానికి తహాసీల్దార్ శ్రీనివాస్ పూలమాల వేసి



నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సనూభూతిని తెలియజేసి, ప్రభుత్వం తరుపున అంత్యక్రియల నిమిత్తం మంజూరైన రూ.30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ రాంసింగ్, గిర్దావర్ కుమార్ పాల్గొన్నారు.

## లక్ష్మీగణపతి హోమంలో పాల్గొన్న భక్తులు

**ప్రజాపక్షం/వాజేడు :** మండల కేంద్రంలోని సంతపాకల సెంటర్లో వినాయక నవరాత్రులలో భాగంగా లక్ష్మీ గణపతి హోమ పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్దలతో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోదెబోయిన



స్వరూపసత్యనారాయణతో పాటు పలువురు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య హోమ పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. భక్తులు పెద్ద సంఖ్యలొ పాల్గొని లక్ష్మీ గణపతిని దర్శించుకున్నారు.

## పాఠశాల హెడ్ బాయ్‌గా అరుణ్ కన్న, హెడ్ గర్ల్‌గా రేవతి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** కోలుకొండ పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం పాఠశాల హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలను ప్రజాస్వామ్య పద్దతిలో నిర్వహించారు. ఎన్నికల నోటిఫికే



షన్, నామినేషన్లు, ప్రచారం, ఓటింగ్, బ్యాలెట్ బాక్స్, ఓట్ల లెక్కింపు, తదితర ప్రక్రియలను విద్యార్థులతో నిర్వహించారు. హెడ్ బాయ్‌గా అరుణ్ కన్న, హెడ్ గర్ల్‌గా జి రేవతి విజయం సాధించినట్లు ఎన్నికల అదికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ కరుణ, సర్పంచ్ స్రవంతి, ప్రవీణ్, వార్డు మెంబర్ స్వరూప బిక్షపతి, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటి ప్రతినిధులు, సర్పంచ్లు పాల్గొని అభినందనలు తెలిపారు.

## నివాళులు అర్పించిన నాయకులు

ప్రజాపక్షం/జఫర్‌గడ్: మండలంలోని వడ్డేగూడెం గ్రామానికి చెందిన మారేపల్లి బాబు ఇటీవల మృతిచెందగా సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు అతని భౌతిక కాయానికి పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. ఆయన మృతి పార్టీకి, ప్రజా సంఘాలకు తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సోమయ్య, మండల కమిటి సభ్యులు సుధాకర్, టౌన్ కార్యదర్శి నర్సింగ్, చిరంజీవి, ఆసిఫ్, పాల్గొన్నారు.

## గణనాథుని సేవలో మాద్రి పృథ్వీరాజ్



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** గణనాథుని సేవలో, అన్న దాన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. పటాన్చెరు పట్టణంలోని వివిద కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఆదివారం సందర్శించి మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాల వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదం వడ్డించారు. శ్రీ గణనాథుని కృపతో పటానెచెరు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని విఘ్నేశ్వరుని కోరుకున్నారు. ప్రతి ఒక్కరిజీవితంలో విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించారు.

## చార్ల మానయ్య వర్ధంతి వేడుకలు



**ప్రజాపక్షం/హత్నూర:** హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో స్వర్గీయ చార్ల మానయ్య వర్ధంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చార్ల మానయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మానయ్య ఉపాధ్యాయునిగా ,రాజకీయ నాయుకునిగా సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గ్రామాభివృద్ధి , ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకిత భావాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లింగాపూర్, గ్రామ ప్రజలు ,గ్రామ పెద్దలు , ఉపసర్పంచ్ వార్డు సభ్యులు యుుకులు ,చార్ల మానయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు.

## కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షుడిగా రామచంద్రం..



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా కుమ్మర్ల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తానని సిద్దిపేట జిల్లా కుమ్మర్ల సంఘం నూతన అధ్యక్షుడు తరిగొప్పుల రామచంద్రం అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యాప్తంగా జెండాలను ఆవిష్కరించుకొని సంఘం బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా బెక్కంటి సంపత్,ప్రధాన కార్యదర్శిగా కొలిపాక శ్రీనివాస్, కోశాధికారిగా నాంపల్లి వెంకట్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కమిటీని సన్మానించారు.

# వైభవంగా వినాయక నిమజ్జన శోభాయాత్ర



**ప్రజాపక్షం/పటాన్‌చెరు:** ఇస్నాపూర్ ,పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సనా కాలనీ ఫేస్ 1లో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జన శోభాయత్రాను అంగరంగా వైభవంగా నిర్వహించారు. గత 14 సంవత్సరాల నుండి నవరాత్రి ఉత్సాలను ఘనంగా నిర్వహిస్తున్న నిర్వాహకులు ఈ ఏడాది నిమజ్జన వేడుకలను మరింత ప్రత్యేకంగా నిర్వహించారు. వినాయక విగ్రహాన్ని ప్రత్యేక్షంగా అలంకరించిన వాహనంపై ప్రతిష్టించి భక్తుల భక్తిశ్రద్ధల నడుమ శోభయాత్రను ప్రారంభించారు. వినూత్న బ్యాండ్ మేళాలు ,డప్పు వాయిద్యాలు,యువత నృత్యాలు, శోభాయాత్రకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బ్యాండ్ మేళాల హోరుతో భక్తుల జైజై నినాధాలతో సనా కాలనీ వీదులు మార్మోగాయి. చిన్నారులు ,మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ శోభాయత్రలో సందడి చేశారు. నిమజ్జనోత్సవానికి ముఖ్య అతిథులుగా పట్లోల నరేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హాజరయ్యారు. వారికి యూత్ అసోసేయేషన్ టీం నిర్వాహకులు దుర్గా ప్రసాద్ రెడ్డి మిత్ర బృందం ఘన స్వాగతం పలికారు. నిమజ్జనానికి ముందు నిర్వహించిన లడ్డూ వేలం పాట భక్తుల ఉత్సాహం నడుమ పోటాపోటీగా సాగింది. సనాకాలనీ 1ప్రెసిడెంట్ రామచంద్రారెడ్డి, రూ 45,501/లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. రెండవ లడ్డు సాయిబాబా రూ 39,161/ప్రసాదాన్ని దక్కించుకున్నారు. పీ.వీ విశ్వేశ్వర కందువా వేలంపేటలో రూ. 39,161/ దక్కించుకున్నారు. నిమజ్జన శోభయాత్ర ప్రశాంత వాతావరణంలో కొనసాగగా నిర్వహకులు భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో సన కాలనీ ఫేస్ వన్‌లో పండుగ వాతావరణం నెలకొంది.

# వినాయక మంటపాలను సందర్శించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని వివిధ వినాయక మండపాలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సందర్శించారు. ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంంగా వినియకునికి ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా సంగారెడ్డి పట్టణంలోని 7వ వార్డు కల్వకుంట రోడ్డులో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నరేష్‌రావు నిర్వహించిన వినాయకమండపాన్ని ఎమ్మెల్యే చింతాప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం 9 వవార్డు గొల్ల గూడెంలోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో లాడే బాలు నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు సండే మార్కెట్‌లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సందర్శించారు. వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాల నిర్వహణపై నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్ర యూత్ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిటీసీ లాడే మల్లేశం, మాజీ కౌన్సిలర్ కసిని ,శ్రీకాంత్ ,సదాశివపేట పట్టణ అద్యక్షుడు చీల మల్లన్న మండల అద్యక్షుడు చక్ర పాణి, యువత నాయకులు శ్రవణ్ రెడ్డి , మల్లేశం ,వెంకటేష్, కాలనీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామ రైతులు వరి ధాన్యమును విక్రయించడానికి, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ బిఆర్ఎస్‌వి జిల్లా నాయకుడు నాగుల ప్రశాంత్ గౌడ్ సోమవారం అడిషనల్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో రైతులు తమ పండించిన వరి ధాన్యాన్ని విక్రయించేందుకు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన వివరించారు. ఎన్సానపల్లి గ్రామంలోనే ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనువైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని స్థలం కేటాయించి, కొనుగోలు కేంద్రం ఏర్పాటు ప్రక్రియను త్వరగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# భూమికి–భూమి ఇవ్వండి

### తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేత

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** కెసిఆర్ ఫామ్‌హౌస్ సమీపంలోని పాండురంగ చెరువు నిర్మాణంలో భూములు కోల్పోయిన ఎర్రవల్లి గ్రామానికి చెందిన దళిత రైతులకు సాగు యోగ్యమైన భూమిని ఇవ్వాలని కోరుతూ సోమవారం మర్కూక్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రభుత్వం అసైన్డ్ పట్టాలిచ్చిన భూమిలో 12 సంవత్సరాల క్రితం పాండురంగ చెరువు నిర్మాణం చేపట్టడంతో తాము భూములు కోల్పోయి ఉపాధిలేక ఇబ్బంది పడుతున్నందున తమకు వ్యవసాయ భూమిని పంపిణీ చేయాలని వారు అధికారులను కోరారు. బిఆర్ఎస్ పాలనలో అప్పటి సిఎం కె.చంద్రశేఖర్రావు తమ భూముల్లో చెరువును నిర్మాణం చేపట్టిన సమయంలో భూమి కోల్పోయిన రైతులకు భూమికి భూమి ఇస్తానని వాగ్దానం చేసినట్లు వారు గుర్తు జేశారు. చెరువు నిర్మాణంలో 52 ఎకరాలు భూమి కోల్పోయిన రైతులకు సర్వే నంబర్ 325లో పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ జేశారు. ఈక్రమంలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా జిల్లా కలెక్టర్ నివేదిక అందజేస్తానని తహాసీల్దార్ సరిత పేర్కొన్నట్టు బాధిత రైతులు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరమర్శించిన మాజీ ఎంఎల్ఎ

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల పరిధిలోని గూడెం,బేగంపేట గ్రామాల్లో వివిధ కారణాలతో ఇటీవల మృతి చెందగా సోమవారం మానకొండూర్ మాజీ ఎంఎల్ఏ రసమయి బాలకిషన్ భాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వీరి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,నాయకులు లక్ష్మణ్,తిరుపతి,సంజీవరెడ్డి,శ్రీనివాస్ గుప్తా,శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కొండాపూర్:** మండల పరిధిలోని చెర్ల గోపులారం గ్రామంలో విఘ్నేశ్వరునికి గ్రామానికి చెందిన వెంకటేశ్వరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేకంటేశ్వరెడ్డి ఆధ్వర్యంలో అన్నాదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరెడ్డి మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని గ్రామం సుభిక్షంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రేమానందం, రాములు,బాలరాజ్‌గౌడ్, మహిపాల్ గ్రామస్థులు వినాయకుని భక్తులు యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి



**ప్రజాపక్షం/హత్నూర:** వినాయకుని అనుగ్రహంతో ప్రజలు ఆయురారోగ్యాలు ఐష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సల్లంగా ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో ఆదివారం గణేష్ చౌక్ యూత్ ఆద్వర్యంలో ఉన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానిక ముఖ్య అతిథిగా మాజీ మంత్రి ,ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వినాయకుని అనుగ్రహం తో ప్రజలు ఆయురారోగ్యాలతో, ఐష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు సల్లంగా ఉండాలని కోరారు. అదే విధంగా వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు,పండి రైతులు సుభిక్షంగా ఉండాలని వినాయకుణ్ణి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణగౌడ్, బిఆర్ఎస్ నాయకులు పుల్లయ్య, గారిరాంరెడ్డి, యువ నాయకులు ,అందోల్ శరత్, చంద్ర వార్డు సభ్యులు నాయకులు బుచ్చిరెడ్డి ,ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో ఘనంగా అన్నప్రసాదం



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమం , 51 మందితో మంగళహారతి సంగారెడ్డిలోని ప్రశాంత్ నగర్ కాలనీతో పాటు సంగారెడ్డి వాసుల ఆద్యాత్మిక ,సమైక్యతకు వేదికాగా శ్రీ సంజీవని ఉమామహేశ్వర శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్బంగ ఆదివారం అన్న ప్రసాద కార్యక్రమాన్న ఘనంగా నిర్వహించారు. అశోక్ కొత్తపల్లి జోత్స్న కొత్తపల్లి ఆద్వర్యంలో నిర్వహించిన ఈ అన్నప్రసాద కార్యక్రమానికి భక్తులు కాలనీ వాసులు , సంగారెడ్డి ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజేపి ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్‌పాండే హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట:** ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. ఆనంతరం జిల్లా నలుమూలల నుండి ఆర్జీదారుల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో అర్జిలు మొత్తం 139 వచ్చాయనీ, అర్జిదారులకు న్యాయం చేసి తిరిగి అర్జి పెట్టుకోకుండా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, ఎస్డిసి సుదర్శన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి



ప్రజాపక్షం/రేగోడుః గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని అల్లాదుర్గం సీఐ రేణుక అన్నారు సోమవారం రేగోడు వృద్ధి వినాయక దర్శంచుకున్నారు గణేష్ మండపం వద్ద రేగోడు రిటైర్డ్ ఎస్సై సంగమేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రసాద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై పోచయ్య గణేష్ గడ్డ యూనియన్ నాయకులు శంకర్ గౌడ్ సాయిలు పాపయ్య రాజ్ కమల్ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ మంటపం వద్ద కుంకుమార్చన



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ మండపం వద్ద మహిళలు సోమవారం కుంకుమార్చన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో , పసుపు కుంకుమలతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు. పువ్వులతో గణేషుని పూజ చేసి అందరిని చల్లగా చూడాలని కోరుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బండారి నాగమణి, శశిరేఖ, కవిత, రోజా, కళ్యాణి, భవాని, నరసవ్వ , రాజమణి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను పూడ్చిన నర్సాపూర్ పోలీసులు



ప్రజాపక్షం/నర్సాపూర్: ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో నర్సాపూర్ పోలీసులు స్పందించి రోడ్డు గుంతలను పూడ్చివేశారు. నర్సాపూర్‌సంగారెడ్డి ప్రధాన రహదారిపై బీవీఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారుల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తున్నాయి. దీనిపై స్పందించిన నర్సాపూర్ పోలీసులు ఏఎస్ఐ ముజీబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా సిమెంట్, కంకర వేసి గుంతలను పూడ్చివేశారు. దీంతో ఆ మార్గం గుండా వెళ్లే ప్రయాణికులకు సౌకర్యం ఏర్పడింది. పోలీసుల ఈ చర్య పట్ల పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు మోహన్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సంఘసాని సురేష్, రాష్ట్ర నాయకులు పాపగారి రమేష్ గౌడ్, నాయకులు రాజేందర్, నారాయణరెడ్డి, ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్, అశోక్ సాదుల తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ అభియాన్‌పై అవగాహన




ప్రజాపక్షం/అల్లాదుర్గం: మండల కేంద్రంలో గల స్థానిక వెంకటేశ్వర దేవాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పోషణ అభియాన్ పై సిడిపిఓ పద్మలత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి సారిక ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ, పిల్లలు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సమతుల ఆహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, పప్పులు, చిరుధాన్యాలు, పాలు, గుడ్లు తదితర పోషక పదార్థాలను ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. చిన్నారుల ఎదుగుదల కోసం క్రమం తప్పకుండా బరువు, ఎత్తు పరిశీలించాలని, గర్భిణీలు వైద్యుల సూచనల మేరకు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. పరిశుభ్రమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి అలవాట్లను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ అంగన్ సుప్రవైజర్ తేజస్విని, సర్పంచులు మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రేణుక, జిల్లా కార్యదర్శి బసన్న బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపం వద్ద అన్నదానం-హాజరైన ఎమ్మెల్యే



ప్రజాపక్షం/నర్సాపూర్: మున్సిపాలిటీ పరిధిలోని పదవ వార్డులో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పదవ వార్డు కౌన్సిలర్ బుల్లెట్ రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరై అన్నదానాన్ని ప్రారంభించి గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ బుల్లెట్ రాజు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, బీఆర్ఎస్ నాయకులు సత్యం ఆనంద్ కుమార్, నాగరాజు గౌడ్, రింగుల ప్రసాద్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## అదనపు సహాయక ఇంజనీర్‌గా రాజ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/మనోహరాబాద్: మనోహరాబాద్ మండలంలోని కాళ్లకల్ ప్రాంత అదనపు సహాయక ఇంజనీర్‌గా ఎన్.వి.రాజ్‌కుమార్ సోమవారం పూర్తి స్థాయి బాధ్యతలను స్వీకరించారు. గత ఏడాది జూలై 22వ తేదీ నుంచి సికింద్రాబాద్ నిర్మాణ విభాగంలో అదనపు సహాయక ఇంజనీర్‌గా విధులు నిర్వహించిన ఆయన,అదనంగా కాళ్లకల్ ప్రాంత బాధ్యతలను కూడా నిర్వర్తించారు. తాజాగా కాళ్లకల్‌కు బదిలీ కావడంతో సోమవారం నుంచి ఇక్కడ పూర్తి స్థాయి బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ, కాళ్లకల్ ప్రాంత పరిధిలోని వినియోగదారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, విద్యుత్ సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. విధుల నిర్వహణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, వినియోగదారులు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాళ్లకల్ ప్రాంతంలో విద్యుత్ సరఫరాకు సంబంధించి వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అందరి సహకారంతో కాళ్లకల్ ప్రాంతంలో వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇంజనీర్ ఆనంద్, కాంట్రాక్టర్ రాము, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలే ఆర్థిక భరోసా

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



ప్రజాపక్షం/మెదక్: మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో అర్హులైన లబ్ధిదారులకు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంతో పాటు మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మనోహ హోటల్‌లోని బిర్యానీలో ఈగలు




ప్రజాపక్షం/మనోహరాబాద్: మండల కేంద్రమైన మనోహరాబాద్ పరిధిలోని మనోహ హోటల్‌లో బిర్యానీ తింటున్న సమయంలో ఆహారంలో ఈగలు కనిపించాయని కొందరు కస్టమర్లు ఆరోపించారు.దీంతో హోటల్‌లో ఆహార తయారీ, నిల్వ, వడ్డింపు సమయంలో పాటిస్తున్న పరిశుభ్రత ప్రమాణాలపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కస్టమర్ల కథనం ప్రకారం ఆదివారం రాత్రి మనోహ హోటల్‌లో బిర్యానీ ఆర్డర్ చేసి తింటుండగా అందులో ఈగలు కనిపించడంతో వారు అసహనం వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఆహారంలో ఈగలు కనిపించడం వల్ల తాము తినే ఆహారం నాణ్యత, హోటల్‌లో పరిశుభ్రత పరిస్థితులపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని కస్టమర్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సంబంధిత ఆహార భద్రత శాఖ అధికారులు స్పందించి హోటల్‌లో తనిఖీలు నిర్వహించి,ఆహార నాణ్యత మరియు పరిశుభ్రత ప్రమాణాలను పరిశీలించాలని కస్టమర్లు, స్థానికులు కోరుతున్నారు. కస్టమర్లకు పరిశుభ్రమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలి అని స్థానికులు కోరుతున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



ప్రజాపక్షం/రామాయంపేట: పట్టణ అభివృద్ధిలో బాగంగా రామాయంపేట మున్సిపల్ పరిదిలోని మూడవ వార్డులో 38 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లకు సోమవారం మున్సిపల్ కౌన్సిలర్ గజవాడ నాగరాజు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు సీసీ రోడ్లు నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సహకారంతో రామాయంపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ గుగులోతు రవినాయక్, కోఅప్షన్ సభ్యులు దేమె యాదగిరి, కాంగ్రేస్ నాయకులు దాకి స్వామి, చింతల యాదగిరి, ఎనిశెట్టి అశోక్, సుంకోజు దామోదర్, శివ, దాకి నాగేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి ఎనిమిది దరఖాస్తులు



ప్రజాపక్షం/రేగోడ్ః ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 8 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు రెవెన్యూ మూడు విద్యుత్ 1 ఇందిరమ్మ ఇండ్లు ఒకటి పంచాయతీ రాజ్ ఒకటి తాగునీటి సమస్య రెండు దరఖాస్తులు వచ్చాయని సంబంధిత అధికారులకు పంపించామని తెలిపారు

## వెంకటాపూర్‌కు ప్రత్యేక రెవెన్యూ హోదా కల్పించండి...

ప్రజాపక్షం/రామాయంపేట: మండలంలోని ఆర్.వెంకటాపూర్‌కు (హ్యాబిటేషన్) రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని సోమవారం సర్పంచు వెంకుగారి ఉమా సంజీవరెడ్డి అద్వర్యంలో పంచాయతి పాలకవర్గం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంతో పాటు రామాయంపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. వెంకటాపూర్ గ్రామానికి రెవెన్యూ హోదా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. (హ్యాబిటేషన్) రెవెన్యూ హోదా కల్పించడం ద్వారా స్థానిక ప్రజలకు ప్రభుత్వ పరిపాలన సేవలు మరింత చేరువ అవుతాయన్నారు. రెవెన్యూ సేవలు, ప్రభుత్వ పథకాల సేవలను సులభంగా పొందేందుకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామ ప్రజల అవసరాలు భవిష్యత్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వెంకటాపూర్‌ను రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయాలని అధికారులను సర్పంచు కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు అనురాధ నరేష్, వార్డు సభ్యులు రేవతి, పుర్ర స్వామి, నాగరాణి, రాచపల్లి ఎల్లయ్య, అక్షిత సంతోష్‌కుమార్‌లు ఉన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన తిరుపతిరెడ్డి



ప్రజాపక్షం/నిజాంపేట్ : నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన మెట్టు లింగం తండ్రి మెట్టు క్రయ్య అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది. సోమవారం రోజున ఆ కుటుంబాన్ని దగ్గరకు వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దంతరమైన దుర్గయ్య కు గత నాలుగు రోజుల క్రితం వెన్నుముక ఆపరేషన్ అయినందున ఆ కుటుంబం కు వెళ్లి ఆరోగ్య విషయాలు తెలుసుకొని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మండలంలో ఎక్కడ సమస్యలు ఉన్న వారి కుటుంబాలకు వెళ్లి ధైర్యంతో పాటు ఆర్థిక సాయం అందజేస్తూ అనేక సేవలు అందిస్తున్న కంటారెడ్డి తిరుపతిరెడ్డికి రుణపడి ఉంటామని వారు తెలిపారు. అదేవిధంగా ఇద్దరు కూడా పార్టీ కార్యకర్తలే కాబట్టి వారి కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజాక్‌పల్లి సర్పంచ్ కనకరాజు, పాగాల ఎల్లం యాదవ్, మడిశెట్టి రవీందర్, గుమ్మళ్ల మైసయ్య, మెట్టు బాలయ్య,గుమ్మల సిద్ధిరాములు, సాకలి దొంతరమైన కిష్టయ్య, మంగలి నరసింహులు, సింగిరమైన బాలయ్య, నాని, తదితరులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లతో గణపేశ్వరుడి అలంకరణ



**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండల కేంద్రంలోని చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయంలో వినాయక నవరాత్రుల సందర్భంగా స్వామివారికి కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి సంవత్సరం నవరాత్రుల్లో కరెన్సీ నోట్లతో గణపేశ్వరుడిని అలకరించడం అనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా సోమవారం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు భక్తులకు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## లక్ష్మారెడ్డిపల్లిలో ఘనంగా గణనాథుడి మహా అన్నదానం

**ప్రజాపక్షం/గణపురం:** గణపురం మండలంలోని లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో వినాయక మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరాలుగా లక్ష్మారెడ్డిపల్లిలో గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నామన్నారు. వినాయక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమానికి గణపురం సిఐ కరుణాకర్ రావు ముఖ్య అతిధిగా హాజరై స్వయంగా అన్న ప్రసాదాలను వడ్డించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సిఐ కరుణాకర్ రావుకు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహా అన్న ప్రసాద దాత మేడిపల్లి సంధ్యారాణి రాజు గౌడ్, గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓద్దుల విజయ అశోక్‌రెడ్డి, ఎడ్ల సంతోష్, మేడిపల్లి శ్రీనివాస్, మామిడాల శరత్ బాబు, చుక్క నరేష్, మామిడాల విజయ్‌కుమార్, మాదారపు కృష్ణమూర్తి, వీరగోని నాగరాజు, వీరమల్ల వీరారెడ్డి, భోజ వాసుదేవ రెడ్డి, శ్రీశాంత్ రెడ్డి, విధ్వత్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిమాపక కేంద్రం ప్రారంభోత్సవంలో జాప్యమెందుకు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** అగ్నిమాపక కేంద్రం మంజూరై ఆరు నెలలు గడుస్తున్నా ప్రారంబోత్సవంలో రాష్ట్ర మంత్రి చేస్తున్న జాప్యం వెనుక మతలబు తెలపాలని కోరుతూ మండలకేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం వద్ద సోమవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కొబ్బరికాయ కొట్టి వినూత్న నిరసన తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ అగ్నిమాపక కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభిచకపోవడంపై జవాబు చెప్పాలని అన్నారు.అగ్మిపక కేంద్రం కాటారం మండలానికి మంజూరైతే ఇప్పటికే ప్రారంభించేవారని మహాదేవపూర్ మండల ప్రజలపై మంత్రి చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు.గతంలో మహాదేవపూర్ మండలానికి మంజూరైన ప్రభుత్వ కార్యాలయాలను కాటారం మండలకేంద్రానికి తరలించారని ప్రస్తుతం అగ్నిమాపక కేంద్రాన్ని తరలించే కుట్ర జరుగుతుందని అనుమానం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకుడు మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు,మంథని నియోజకవర్గ మాజీ మహిళా అధ్యక్షురాలుకేదారి గీతాబాయి,మండల యువజన అధ్యక్షుడు అలీం ఖాన్,నాయకులు ఓడేటి రవిందర్, పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** కొండా లక్ష్మణ్ బాపూజీ 14వ వర్ధంతి సందర్భంగా పట్టణ పద్మశాలి సంఘం కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ ఆద్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటి సంఘం నాయకులు సుధాకర్, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, మార్కండేయ, రమేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** గణేష్ శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి.అశోక్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 23, 24 న జరగనున్న గణేష్ శోభాయాత్ర, నిమజ్జన ఏర్పాట్లపై సోమవారం ఐడీఓసీలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ శోభాయాత్ర, నిమజ్జనాల సందర్భంగా విధులు కేటాయించిన అధికారులు, సిబ్బంది బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. నిమజ్జనాలు జరిగే ఘన్‌పూర్, కాళేశ్వరం ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పోలీస్, రెవెన్యూ, విద్యుత్, నీటిపారుదల, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేయాలని సూచించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలకు వైద్య శిబిరాలు, అంబులెన్స్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. శోభాయాత్ర సందర్భంగా భక్తులు విద్యుత్తు ప్రమాదాలు అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. చిన్న పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ కృషి, త్యాగం మరవలేనిదని




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అంబేద్కర్ కృషి, త్యాగం ఈ దేశం మరవలేనిదని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్లా మల్లయ్య కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన 50 సంవత్సరాల గోల్డెన్ జూబ్లి ఉత్సవాలు జిల్లా కమిటి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పుల్లా ప్రేమ్ సాగర్ నీలిరంగు జెండాను ఆవిష్కరించి మాట్లాడుతు అంబేద్కర్ యువజన సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి అవుతుందని గ్రామ గ్రామనా ప్రతి మండలంలో ప్రతి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం లో గోల్డెన్ జూబ్లి విజయోత్సవలను జెండాలు ఏత్తీ పూలమాలలు వేస్తూ జరుపుకోవాలన్నారు. అంబేద్కర్ కృషి త్యాగం ఈ దేశం మరవలేనిదని కొనియాడారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్లా మల్లయ్య అంబేద్కర్ విగ్రహంకు పూలమాల వేసి మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాలని ముందుకు తీసుకు వెళ్లాలని సూచించారు. ప్రతి యొక్క పౌరుడు ఈ సంఘములో చేరి కంకన బద్దులై పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి జోగుల రాజు, జిల్లా కోశాధికారి గోగుల మదన్ మోహన్, జిల్లా ప్రచార కార్య దర్శి గుర్రపు రాజేందర్, నియోజకవర్గ ఇంచార్జ్ అరకొండ రాజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు జాడి అశోక్, బిడ్డేల పోచయ్య, గట్టయ్య, మారేపల్లి కొంరయ్య, శ్రీనివాస్,మండల అధ్యక్షులు, శనిగరపు రాజేందర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణం రీసర్వే చేపట్టాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణం సంబంధించి రి సర్వే నిర్వహించాలని, బహిరంగ మార్కెట్ విలువ కనుగొనంగా 2013 భూసేకరణ చట్టం ప్రకారం నాలుగు రెట్ల పరిహారం చెల్లించి, సోలాటియం 100 శాతం యాడ్ చేయాలని, కాల్వని నిర్మాణం కోసం భూమి సేకరించగా నిరుపయోగంగా వ్యవసాయానికి నిరుపయోగంగా మిగిలినటువంటి భూమికి కూడా పరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ప్రజావాణిలో రైతులతో కలిసి రైతుల అభ్యంతరాలకు సంబంధించిన వినతి పత్రాలు అందజేసి మాట్లాడుతూ, చిన్న కాలేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణం సంబంధించి ప్రాథమిక సర్వే నిర్వహించే క్రమంలో రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడం వల్ల ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వాళ్లే ఏకపక్షంగా సర్వే నిర్వహించడం వల్ల అనేక అభ్యంతరాలకు కారణమైందని వారన్నారు. రీ సర్వే నిర్వహిస్తేనే ఈ సమస్యల పరిష్కారం దొరుకుతుందని వారు వివరించారు, బహిరంగ మార్కెట్ విలువ కనుగుణంగా 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నాలుగు రెట్ల పరిహారం చెల్లించాలని 100 శాతం సోలార్ టీం యాడ్ చేయాలని, రైతుల నుండి భూమి ఎక్కువ సేకరిస్తూ ఎంజాయ్మెంట్ లిస్టులో తక్కువ విస్తీర్ణం నమోదు చేశారని కాలువల నిర్మాణం కోసం భూమి సేకరించగా వ్యవసాయానికి నిరుపయోగంగా మారిన భూమిని కూడా ఎంజాయ్మెంట్ లిస్ట్ లో నమోదు చేయలేదని, నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్కెర లక్ష్మీనారాయణ, పి జగపతిరావు, పోలం చిన్న రాజేందర్, పోలం రాజకు మార్, శ్రీధర్, బౌతు రాజేందర్, పోలం వైకుంత కుంటి నాగరాజు రాజబాబు గుంటి శంకర్ సుమారు 100 మంది రైతులు ఉన్నారు.

## పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

**ప్రజాపక్షం/గణపురం:** జిల్లాలో పోలీసు సేవలను మరింత సమర్ధవంతంగా అందించే లక్ష్యంతో జిల్లా అడిషనల్ ఎస్పి నరేష్ కుమార్ సోమవారం గణపురం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ లోని రికార్డులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, సిసి కెమెరాల పనితీరు, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాఉ ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో సమావేశమైన అదనపు ఎస్పి శాంతిభద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని, నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, పారదర్శకమైన పోలీసు సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## రైతు పట్టా భూములకు హద్దులను స్పష్టంగా నిర్ణయిస్తాం



**ప్రజాపక్షం/చిట్యాల:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన గడువులో భూముల రీ సర్వే ద్వారా రైతులకు వారి పట్టా భూములకు హద్దులను స్పష్టంగా నిర్ణయిస్తామని స్థానిక తహసీల్దారు వసంతరావు తెలిపారు. సోమవారం మండలంలోని చల్లగరిగ గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో తహసీల్దారు వసంతరావు రైతుల భూముల వద్దకు వెళ్ళి గ్రామ సరిహద్దుల నిర్ణయం చేసుకుని మొదటగా చల్లగరిగ గ్రామ సరిహద్దులను గుర్తించి ఖరారు చేస్తున్నామన్నారు. గ్రామకంతం, ప్రభుత్వ భూములు, అనంతరం గ్రామ కంతం హద్దులు, అలాగే ఎస్ఆర్ఎస్పి ఇరిగేషన్ పంచాయతీరాజ్, ఇతర ప్రభుత్వ సంస్థల భూముల హద్దులను సర్వే చేస్తారని తెలిపారు. పట్టా భూముల హద్దులు, ఆ తర్వాత ప్రతి రైతుకు సంబంధించిన పట్టా భూముల హద్దులను స్పష్టంగా నిర్ణయిస్తారు. భూదార్ జారీ సర్వే పూర్తయిన తర్వాత పట్టాదారులకు 'భూదార్' కార్డులు పత్రాలు జారీ చేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రాజేందర్, అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, చల్లగరిగ, జూకల్ శివారు రైతులు, సిబ్బంది మండల సర్వేయర్, చల్లగరిగే, జూకల్ గ్రామ పంచాయతీ అధికారులు, జిపిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లు ముమ్మరం

**ప్రజాపక్షం/గణపురం:** భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ఆదేశాల మేరకు గణపురం మండల కేంద్రంలోని గణపసముద్రంలో ఈ నెల 23న నిర్వహించనున్న గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్, బుర్రకాయలగూడెం సర్పంచ్ తుమ్మల సంపత్‌ల ఆధ్వర్యంలో నిమజ్జన ఏర్పాట్ల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బురకాయలగూడెం సర్పంచ్ తుమ్మల సంపత్, గణపురం ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి కలియ సాగర్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ చోటేమియా, వార్డు మెంబర్ తిక్క సంపత్, పాల్గొన్నారు.